శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# స్టేజ్ మీద నుండి అలిగి వెళ్లిపోయిన ఎంపి వేమిరెడ్డి





**నెల్లూరుఅర్బన్, నవంబర్3,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా రివ్యూ మీటింగ్‌లో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘోర అవమానం జరిగింది. అధికారుల తప్పిదంతో ఖంగుతిన్న మంత్రులు, జిల్లా పరిషత్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్‌లో హోస్ట్‌గా వ్యవహరించిన నెల్లూరు రూరల్ ఆర్డివో మంత్రులకు స్వాగతం పలికే కార్యక్రమంలో భాగంగా బొక్కేలు సమర్పించి వేమిరెడ్డి పేరును విస్మరించడంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్టేజి మీద నుండి అలిగి వెళ్లిపోవడం జరిగింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సముదాయించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్టేజి మీద నుండి స్వయంగా వెళ్లినా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మంత్రులను పట్టించుకోకుండా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయారు.

# జిల్లా టీడీపీ కార్యాలయంలో కూటమి పార్టీల నాయకులు



**నెల్లూరు, నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన తెలుగుదేశం బీజేపీ జనసేన పార్టీల నాయకుల సమావేశం జరిగింది. సాగునీటి సంఘాల ఎన్నికలు, కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, నియోజకవర్గాల వారీగా కూటమి నాయకుల మధ్య సమన్వయం, జిల్లా అభివృద్ధి కొరకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, దేవాలయ పాలక మండళ్ళు, ఏఎంసీ కమిటీలు, ఇతర నామినేటెడ్ పదవుల భర్తీ, అధ్యక్షులు వారి అనుమతితో ఇతర అంశాలు అజెండాగా సమావేశంగా సాగింది. జిల్లా కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన జిల్లా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆనం రామనారాయణరెడ్డి, షేక్ అబ్దుల్ అజీజ్‌తో పాటు ఎమ్మెల్యేలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వర్యులె ఎన్ఎండీ ఫరూక్, రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పట్టణాభివృద్ధి పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, జనసేన పార్టీ నాయకులు వేములపాటి అజయ్‌కుమార్, నూనె మల్లిఖార్జున యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రబోలు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫరూక్‌ని సన్మానించిన వీపీఆర్



**నెల్లూరు, నవంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** కూటమి ప్రభుత్వం నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, ఎన్ఎండీ ఫరూక్ ఆదివారం ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లా సమీక్ష మండల సమావేశానికి హాజరు అయ్యేందుకు నెల్లూరు నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌కి చేరుకున్న విధితమే. తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయానికి విచ్చేశారు. ఆయన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు.04/11/2024 సోమవారం నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్ లో ఉదయం 10:గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమిషనర్ ను కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

# జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని సత్కరించిన బీదా రవిచంద్ర



**నెల్లూరు,నవంబరు3 ప్రభాతవార్త-విద్య** డిఆర్‌సి సమావేశంలో పాలొ ్గనేందుకు నెల్లూరు నగరానికితొలి సారిగా విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి ఎన్.ఎండి ఫరూఖ్ ని నగరంలోని స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర ఆదివారం మరా ్యదపూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బీదా మంత్రిని శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లాలో రాజకీయాలు, పార్టీ స్థితిగతులపై వారు ఇరువురు చరి ్చంచారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌ఛార్జీ మంత్రితో భేటీ అయిన ఎస్పీ



**నెల్లూరు క్రైం, నవంబర్ 3, ప్రభాతవార్త** జిల్లాకు ఆదివారం విచ్చేసిన మైనారిటీ, న్యాయ శాఖమంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఎన్ఎండి, ఫరూక్‌ని జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# జిల్లా సమీక్ష మండలి సమావేశంలో సౌకర్యాల కరువు

**నెల్లూరు అర్బన్, నవంబర్ 3, ప్రభాతవార్త** ఆదివారం నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం (డిఆర్పి) జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా మంత్రులు, జిల్లా శాసన సభ్యులు జిల్లా అధికార యంత్రాంగం సమక్షంలో నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం బాధ్యతలు చీఫ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ నిర్వహణలో జరిగింది. కానీ సౌకర్యాల విషయంలో నామమాత్రంగానే చీఫ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ నిర్వహించిందని చెప్పుకోవచ్చు, ప్రోటోకాల్ విషయంలో గానీ మంచినీటి విషయంలో సమీక్ష సమావేశానికి సంబంధించిన పేపర్ బుక్స్ విషయంలో గానీ కొన్ని లోటుపాట్లు జరిగాయి. సమావేశం మొదలుకాకముందే సిపిఓవ అధికారి ఎవరినీ ఆహ్వానించాలో ఏ అధికారి పుష్పగుచ్ఛం ఇవ్వాలో తమ దైన శైలిలో తెలియజేయడం జరిగింది. రాత పూర్వకంగా ఇంచార్జి డిఆర్‌ఓగా ఉన్న అనూషకి రాసి ఇవ్వడం కూడా జరిగింది. కానీ దాంట్లో ఎంపి పేరు ఉందా లేదా అనేది గమనార్ధకం. ఇంక సౌకర్యాల విషయంలో వస్తే నామమాత్రంగానే చూశారని చెప్పుకోవచ్చు.

# సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్3, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం 18,600 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 70.388 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 2100, కండలేరు వరద కాలువకు పదివేల క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99. 539 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# వాడివేడిగా సాగిన జిల్లా సమీక్ష మండలి సమావేశం



**నెల్లూరు అర్బన్, నవంబర్ 3, ప్రభాతవార్త** ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మైనారిటీ, న్యాయశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం జిల్లా ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అనేక ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ సమావేశంలో అనేక ముఖ్యమైన శాఖల పనితీరును కూలంకషంగా చర్చించడం జరిగిందని, ఇక్కడ తీసుకున్న నిర్ణయాలను ఆచరణ చేయాల్సి న భాద్యత జిల్లా కలెక్టర్‌పై ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు అన్ని విధాల అందుబాటులో వుండి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఇది మంచి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా తనను నియమించినందుకు సిఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులందరూ హాజరై సహకరించారని, అందుకు అందరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సగౌరవంగా ఆహ్వానం పలకడం పొరపాటు జరిగిందని, ఇది బాధాకరమైన విషయమని, దీనికి అందరం చింతిస్తున్నట్లు మంత్రి పరూక్ పేర్కొన్నారు.

**ఎంపి వేమిరెడ్డికి అందరి తరపున క్షమాపణ చెబుతున్నాం - మంత్రి ఆనం** డిఆర్‌సి సమావేశంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సగౌరవంగా ఆహ్వానించకపోవడం పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందరి తరపున క్షమాపణలు చెప్పారు. ప్రజాప్రతినిధుల పట్ల అగౌరవంగా వ్యవహరిస్తే ఊరుకోమని, ప్రజాప్రతినిధులను తప్పకుండా గౌరవించాలన్నారు. ఎంపి వేమిరెడ్డి విషయంలో పశ్చాత్తాప పడుతున్నాం అందరం బాధను వ్యక్తీకరిస్తున్నామన్నారు. ఇలాంటి లోపాలు మళ్ళీ జరగకుండా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**త్వరలో జిల్లాలో ఎయిర్‌పోర్టు : మంత్రి నారాయణ** దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పోర్టులు, ఎయిర్‌పోర్టులు అవసరమని, వీలైనంత త్వరలో దగదర్తిలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఇందుకు ఢిల్లీలో చర్చించామని, కమిటీ కూడా పరిశీలనలకు మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చి ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పై ఎస్పీకి ఆదేశాలిచ్చామని, చింతారెడ్డిపాలెం, కనుపర్తిపాడు కూడళ్ల వద్ద ఫ్లై ఓవర్ వంతెల నిర్మాణానికి ఇప్పటికే ఎన్‌హెచ్ అధికారులతో చర్చించినట్లు చెప్పారు.

**జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు: కలెక్టర్ ఆనంద్** జిల్లాలో వివిధ శాఖల ద్వారా అభివృద్ధి పనులు వేగంగా చేపడుతున్నట్లు కలెక్టర్ ఆనంద్ చెప్పారు. పల్లె పండుగలో భాగంగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ పనులు, ఆర్అండ్‌బి శాఖ ద్వారా రోడ్లను మరమ్మతులు చేపడుతూ గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నట్లు కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు నియోజకవర్గానికి 80 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు 43 కోట్లు జిల్లాకు మంజూరైనట్లు చెప్పారు. జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి రక్షిత మంచినీటి పథకాలను నిర్మించి పంచాయితీలకు అప్పగించడం జరుగుతుందని, వీటి నిర్వహణను పంచాయితీలు చూసుకోవాలని చెప్పారు. ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికేట్లు లేని గిరిజనులను పదివేల మందిని గుర్తించి, వీరికి స్పెషల్ డ్రైవ్ ద్వారా గత మూడు నెలల్లో సుమారు వెయ్యి మందికి కార్డులు ఇప్పించామని, వీటిపై కూడా పూర్తి స్థాయిలో సమీక్ష చేస్తామని కలెక్టర్ చెప్పారు. నెల్లూరు రూరల్ మండలం అమంచర్ల ఏపిఐఐసి భూములకు సంబంధించి రైతులకు నగదు చెల్లింపు చేయడం జరిగిందని, దీనికి అటవీశాఖ అభ్యంతరాలున్న దృష్ట్యా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ చెప్పారు.

**గత ఐదేళ్లల్లో అక్రమాలకు విచారణ చేపట్టండి : ఎమ్మెల్యే సోమిరెడ్డి** గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇరిగేషన్ పనులపై విచారణ చేపట్టాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ యాంత్రీకరణను నిర్లక్ష్యం చేసిందన్నారు. గత ఐదేళ్లలో ఎన్ని నీటిగుంటలు తవ్వారో, ఎన్ని సూక్ష్మ బిందు సేద్య పరికరాలు ఎంతమందికి ఇచ్చారో, ఎన్ని నిధులు ఖర్చు చేశారో తెలపాలని అధికారులను నిలదీశారు. గిరిజనులు ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారని తన నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రత్యేక క్యాంపులు పెట్టి ఆధార్ కార్డులు ఇవ్వాలని ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు.

**లష్కర్లకు జీతాలు ఇవ్వండి : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి** జిల్లాలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న లష్కర్లకు జీతాలు ఇవ్వడం లేదని, కొంత మందిని తొలగిస్తున్నారని, ఈ చిరుద్యోగులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత రెడ్డి కోరారు. సాగునీటి సంఘాలకు ఎన్నికల నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల జాబితాను సక్రమంగా తయారుచేయాలని అధికారులకు సూచించారు. కోవూరులో ఇరిగేషన్ పనులకు 6.30 కోట్లు మాత్రమే మంజూరు చేశారని, మరింత ఎక్కువ నిధులు కేటాయించి కాలువల్లో పూడికతీత పనులను ఎక్కువగా చేపట్టాలన్నారు.

**నెల్లూరు రూరల్‌లో మూడు బ్రిడ్జిల నిర్మించేందుకు చర్యలు చేపట్టండి: ఎమ్మెల్యే కోటంరెడ్డి** నెల్లూరు పరిధిలో ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండేందుకు పొట్టేంపాలెం కలుజు వద్ద, కొత్తూరు సమీపంలోని తెలుగుగంగ కార్యాలయం వద్ద, నెల్లూరు సమీపంలో ఇరుగాళమ్మ కూడలి వద్ద వంతెనలను నిర్మించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ మూడు వంతెనలను నిర్మించేందుకు కృషి చేయాలని మంత్రులను కోరారు. అమంచర్ల వద్ద ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు 562 ఎకరాలను సేకరించి రైతులకు 50 కోట్ల మేర పరిహారం కూడా చెల్లించడం జరిగిందని, పారెస్టు డిపార్టుమెంటు చెబుతున్న అడ్డంకులపై మంత్రులు, కలెక్టర్ దృష్టిసారించి ఈ పారిశ్రామికవాడను పూర్తి చేస్తే సుమారు 10 వేల మందికి ఉద్యోగాలు లబిస్థాయని కోటం రెడ్డి చెప్పారు. కొమ్మలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.

**రాళ్లపాడు 1.5 టిఎంసిల నీటిని విడుదల చేయాలి: కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి** సోమశిల జలాశయం నుంచి రాళ్లపాడు రిజర్వాయర్‌కు 1.5 టిఎంసిల నీటిని విడుదల చేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు కోరారు. ప్రతిసారి అర టిఎంసి మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని, ఈ సారి 1.5 టిఎంసిలను విడుదల చేస్తే రాళ్లపాడు ఆయకట్ట కింద రైతాంగం వరిసాగు చేసేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు.

**యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టండి: ఎమ్మెల్యే కృష్ణారెడ్డి** జిల్లాలో పిఎసిఎస్‌లు, మార్క్‌ఫెడ్‌ల ద్వారా యూరియా సరఫరా చేయాలని, బయట మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అన్నారు. వర్షాలకు చెరువులన్నీ నిండాయని, మేజర్ ఇరిగేషన్ పనులపై దృష్టిసారించాలని సూచించారు. లష్కర్లకు ఓఆర్ఎం ఫండ్స్ నుంచి జీతాలు ఇవ్వాలని, ఎఫ్‌డిఆర్, ఓఅండ్ఎంకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. దెబ్బతిన్న కలుజులకు మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిశ్రమలు తెచ్చేది చంద్రబాబు అని అభివృద్ధి చేసేది చంద్రబాబేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, ఇన్చార్జి డిఆర్‌వో అనూష, జడ్పి సిఇవో జె. మోహన్ రావు, సిపివో ఎస్. రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఫరూక్‌కు ఘన స్వాగతం



**నెల్లూరు అర్బన్, నవంబర్ 3, ప్రభాతవార్త** జిల్లా సమీక్షా మండలి సమావేశంలో పాల్గొనడానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం నెల్లూరు చేరుకున్నారు. ఆర్డిఓ అనూష, పలువురు అధికారులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. గార్డ్ ఆఫ్ హానర్ తీసుకున్నారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, మాజీ ఎమ్మెల్సీ బీద రవి చంద్ర, స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర రెడ్డి, ఆనం రంగమయూర్ రెడ్డి, జిల్లా ఎస్పి కృష్ణకాంత్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు. జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి విషయాలపై మంత్రి చర్చించారు. జిల్లాలో మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# డెల్టాకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి






**బుచ్చి నవంబర్ 3 ప్రభాతవార్త** కోవూరు డెల్టా మొదటి కారుకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదివారం కనిగిరి రిజర్వాయర్ వద్ద నుండి సాగునీరు విడుదల చేశారు. మొదట గంగమ్మకు పూజలు చేసి సారి సమర్పించారు. మొదటి కారు బాగా పండాలని రైతులందరు సంతోషంగా ఉండాలని ఆమె కాంక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతు నారుమళ్ళకోసం ఈస్ట్రన్ ఛానల్‌కి 100 క్యూసిక్కులు, సదరన్ ఛానల్‌కి 80 క్యూసిక్కులు నీటిని విడుదల చేయడం జరిగిందని ఆమె తెలిపారు. సోమశిలలో 69 టిఎంసిలకు చేరుకోవడం హర్షనీయమని అన్నారు. కనిగిరి రిజర్వాయర్ పూడిపోయి ఉందని రైతులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని అన్నారు. రిజర్వాయర్ పూడిక తీయడం సాధ్యమా,లేక రిజర్వాయర్ కట్టలు పెంచడం మేలా అన్న విషయం ఇంజనీర్లతో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి కనిగిరి రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే కనిగిరి రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు.

**అనంతరం పెన్నా డెల్టా ప్రాజక్టు** మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతు ఈస్ట్రన్ చానల్‌కి,సదరన్ చానల్‌కి ఎమ్మెల్యేప్రశాంతిరెడ్డి నీటి విడుదల చేయడం శుభపరిణామమని అన్నారు. విడవలూరు,కొడవలూరు,రామతీర్థం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. రైతులందరు కూడా మంచి దిగుబడి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,ఏటూరు శివరామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, జిల్లా రైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి,వంశీకృష్ణారెడ్డి, బత్తల హరికృష్ణా, మోర్ల మురళీ, ఇమ్మడి శెట్టి సుబ్బారావు,వల్లూరు శ్రీనివాసులు, కావలి వెంకటేశ్వర్లు,బొమ్మ సుబ్బారెడ్డి , చక్కామదన్,వవ్వేరు నాయకులు మురళీ, శివయ్య,ఇరిగేషన్ డిఇ పెంచలయ్య,ఇరిగేషన్ ఏ.ఇ ప్రసాద్, ఎంపిడిఓ శ్రీహరి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జనసేననాయకులు మాదవ్, డైరక్టర్ తుమ్మల ప్రసాద్, బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, నగర్ అద్యక్షులు రామిశెట్టి మోహన్, పలువురు అధికారులు, టిడిపినాయకులు పాల్గొన్నారు.

# కామాక్షితాయికి కొరవడిన దాతల సహకారం



**బుచ్చి నవంబర్ 3 ప్రభాతవార్త** ఈ సంవత్సరం కార్తికమాసం పురస్కరించుకొని జొన్నవాడ కామాక్షితాయి ఆలయం వెలవెల పోతోంది. కార్తిక మాసం ప్రారంభం అయి మూడు రోజులౌతున్న ఇంతవరకు కరపత్రాలు కూడా భక్తులకు అందలేదు. గత సంవత్సరం కార్తిక మాసం దాతల సహకారంతో ఎంతో వైభవంగా జరిగింది. ఒక్కోక్క వారం ఒక్కోక్క కార్యక్రమాన్ని దాతల సహకారంతో అప్పటి చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,పాలక మండలి సభ్యులు దాతల సహకారంతో వేడుకగా నిర్వహించారు. గత సంవత్సరం మొదటి సోమవారం లక్షదీపోత్సవం, రెండోవ సోమవారం అన్నాభిషేకం, మూడోవ సోమవారం రుద్రహోమం,

**వెలవెల బోతున్న కామాక్షితాయి సన్నిది**
**ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**
**జొన్నవాడ పైన ప్రత్యేకదృష్టి పెట్టమ్మ...**

ఆదివారం ప్రదోషకాల వృషభార్చన, నాల్గోవ వారం పెన్నాహారతి అత్యంత వేడుకగా జరిగాయి. ప్రసార మాద్యమాలలో కార్తిక దీపోత్సవం గురించి పెద్దఎత్తున ప్రచారం నిర్వహించగా ప్రతి వారం భక్తులు పోటేత్తారు.ఈ సంవత్సరం ఇంతవరకు కరపత్రాలే భక్తులకు పంపిణి చేయ్యలేదు.ఈ సంవత్సరం దాతలు కూడా ముబావంగా ఉన్నట్లు తెలుస్తోంది.కామాక్షితాయికి అత్యంత భక్తురాలు అయిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి జొన్నవాడ



దేవస్థానంపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని గతవైభవాన్ని తీసుకొని రావాలని భక్తులు కోరుతున్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**కావలి రూరల్, నవంబర్03 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు గ్రామరెవిన్యూ పరిధిలో 30 సంవత్సరాలనుండి 40 సంవత్సరాలలోపు వయసు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందడం జరిగింది. కావలిరూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి ముసునూరు గ్రామ విఆర్ఓ రాగిపూడి సింగరయ్య రాబడిన సమాచారం మేరకు కావలి మున్సిపాలిటి పరిధిలోని ముసునూరు గ్రామరెవిన్యూ పరిధిలో ముసునూరు గ్రామపొలాల్లో జాతీయరహదారి రైల్వేట్రాక్ మధ్య కొంత దూరంలో గుర్తుతెలియనివ్యక్తి మృతిచెందిఉన్నట్లు మృతుడు సుమారు 3 నుండి 4రోజుల క్రిందట మృతిచెంది దుర్వాసన వస్తున్నట్లు సదరు మృతిచెందిన వ్యక్తి యొక్క వివరాలు తెలియనట్లు విచారించి తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదివారం ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. పై ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడమైనది.

## అయ్యప్పస్వామి దేవస్థానంనందు అన్నసంతర్పణ చేసిన అమరా బ్రదర్స్



**కావలి, నవంబర్03 ప్రభాతవార్త :** కావలి పట్టణం కలుగోళమ్మపేటలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో ఆదివారం అయ్యప్పస్వామి మాలధారణ చేసిన అయ్యప్పస్వామి భక్తులకు అమరా బ్రదర్స్, అమరా వెంకట సుబ్బారావు, అమరా వెంకటేశ్వర్లు, అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా, అమరా మాల్యాద్రి సుబ్బారావుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయ్యప్పస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి పట్టణ మరియు పరిసరప్రాంత అయ్యప్పస్వామిమాలధారణ చేసిన భక్తులు పట్టణ ప్రముఖులు అధికసంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా మాట్లాడారు. గత 11 సంవత్సరాలుగా అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి ఆలయ ధర్మకర్తలు దుగ్గిశెట్టి మాధవి, దుగ్గిశెట్టి నవీన్, కమిటి సభ్యులు బాలాజి వెంకన్న, కొత్తూరు సత్యం, కర్నాటి వెంకటసుబ్బారావు, మోడ్రన్ స్టోర్స్ అధినేత మద్దుల వెంకట నరసింహారావు, టిడిపి నేతలు పోతుగంటి అలేఖ్య, బొట్లగుంట శ్రీహరినాయుడు, అయ్యప్ప స్వామి భక్తులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మద్దతుదారులపై విచక్షణ రహితంగా దాడి

**ఇందుకూరుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండలంలోని ఇందుకూరుపేటలో టీడీపీ మద్దతు దారులపై వైసీపీ మద్దతుదారులు విచక్షణా రహితంగా దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఇందుకూరుపేట హరిజనవాడకు చెందిన వంశీ, అవినాష్ అనే యువకులపై అదే ప్రాంతానికి చెందిన జగదేవ్‌పేట గ్రామంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న చలం వెంకటేష్, చలం రాహుల్, చలం మురళి, చలం మహేష్, ఈదురు చిన్న అనే వ్యక్తులు కర్రలతో దాడి చేశారని తెలిపారు. వినాయక చవితి దగ్గర నుడి ఈ గొడవలు జరుగుతున్నట్లు ఎస్సై నాగార్జునరెడ్డి తెలిపారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం



**కందుకూరు, నవంబర్ 3, ప్రభాతవార్త :** కార్తీక మాసం ప్రారంభంను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక దుత్తలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల, నరసింహాపురం, తాత హోటల్, జంపాలవారిపాలెం గ్రామాల్లో త్రైత సిద్ధాంతం భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం, అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి దుత్తలూరు అధ్యక్షులు, సభ్యులు జి.ప్రసాద్, జి.సుధాకర్, కే.నరసింహులు, ఎం.నాగమ్మ, కే.వెంకట సుబ్బమ్మ, డి.రమణయ్య, జి.రమ్యశ్రీ, ఎస్.ప్రేమ్‌కుమార్, ఎం.కొండారెడ్డి, ఎం.పెద్ద కొండారెడ్డి, ఎం.ధనమ్మ, ఎం.కోటేశ్వరమ్మ, ఎం.మమత తదితర సభ్యులతో భగవద్గీత జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## నేడు స్పందన ఫంక్షన్‌హాల్‌లో విద్యుత్ వినియోగదార్ల సదస్సు

**కావలి, నవంబర్03 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని తుమ్మలపెంటరోడ్డులో స్రవంతి థియేటర్ ఎదురుగా ఉన్న స్పందన ఫంక్షన్‌హాల్‌లో సోమవారం మధ్యాహ్నం 3గంటల నుండి 6గంటల వరకు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన "పియం సూర్యఘర్ ముఫ్త్‌బిజిలి యోజన" పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులు పొందే ప్రయోజనాల గురించి సదస్సు జరుగుతుందని కావలి విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. ఈ సదస్సులో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, మున్సిపల్ కమీషనర్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొంటారన్నారు. విద్యుత్ వినియోగదారులు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ పథకం యొక్క ప్రయోజనాలు తెలుసుకోవాలన్నారు. అధిక విద్యుత్ బిల్లుల నుండి విముక్తి పొందగలరని తెలిపారు.

## ఛలో ఒంగోలు పీవీ రావు విగ్రహావిష్కరణ



**ఉలవపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త :** డిసెంబర్ 22న మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు విగ్రహావిష్కరణ అభినందనీయమని ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జీవీ రత్నాకర్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ చొప్పర బాలకోటయ్య, నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్, డాక్టర్ కొండలరావు అభినందనీయమని ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్సీలను విభజించరాదని ఎస్సీలంతా ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఎస్సీ రిజర్వేషన్‌ను ఉమ్మడిగానే అనుభవించాలి తప్ప వర్గీకరించరాదని మాల మాదిగలంతా రాజ్యాధికార దిశగా ముందుకు పోవాలని పోరాడిన వ్యక్తి మహనీయుడు పీవీ రావు అని మాలల కోసం తన ఉద్యోగం సైతం వదిలి ఎన్నో కష్టనష్టాలను అనుభవించి అగ్రకులాల సైతం ఎదిరించిన మహా వ్యక్తి పీవీ రావు డిసెంబర్ నెల 22న నిండు చలిలో ఢిల్లీలో గుండెపోటుతో జాతి కోసం మరణించారని ఆయన ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ ఒంగోలులోనే చర్చి సెంటర్ నందు డిసెంబర్ 22న పీవీ రావు విగ్రహాన్ని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ ఏర్పాటు చేశారని ఈ విగ్రహావిష్కరణ ముఖ్య అతిధులుగా పీవీ రావు సతీమణి ప్రమీల విచ్చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న మాలలంతా వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రామ సింహాలతో బెంబేలు

**ఉలవపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త :** దొంగల అలజడిని గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినప్పుడు పసిగట్టి వెంటపడే గ్రామ సింహాల(కుక్కలు)ను చూసి ప్రజలు నేడు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడబడితే అక్కడ గుంపులు గుంపులుగా రోడ్లపై, ఇళ్ల మధ్య సంచరిస్తూ ప్రజలను ప్రమాదాలకు గురి చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా ఉలవపాడులో కూడా వీధి కుక్కల బెడద తీవ్రమైంది. వీటి దాడిలో పలువురు పిల్లలు, వృద్ధులు సైతం గాయాలపాలవుతున్నారు. అసలే కోతలు బెడదతో ఆందోళన చేస్తున్న ప్రజలు వీది కుక్కలను చూసి భయాందోళన చెందుతున్నారు. ఎటువైపు వెళ్తే అటు కుక్కలు పదుల సంఖ్యలో రోడ్డుపై సంచరించడంతో వాహనదారులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారు. గతంలో పంచాయతీ అధికారులు వీధి కుక్కలను పట్టి ఊరికి దూరంగా వదిలిపెట్టేవారు. జంతుకారణ్య చట్టాలననుసరించి వీధి కుక్కలను తాము పట్టుకునే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. ఉలవపాడులోని కొత్తూరు, కోనేరు సెంటర్, ట్రంకు రోడ్డు, వడ్డెరపాలెంలో కుక్కల బెడద అధికంగా ఉన్నందున అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులు చిన్నప్పుడు నుంచి నీతి కథలు చదవాలి



**ఉలవపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నప్పుడు నుంచి నీతి కథలు చదవాలని అవి మానవ జీవితానికి ఎంతో ఉపయోగపడతాయని గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులచే నీతి కథల పుస్తకాలతో పాటు జాతీయ నాయకుల జీవిత చరిత్రల పుస్తకాలు కూడా చదివించడం జరిగింది. అలాగే ఉలవపాడు శాఖా గ్రంథాలయానికి అనుబంధంగా ఉన్న చాకిచెర్ల గ్రంథాలయంలో కూడా చదవడం మాకిష్టం కార్యక్రమం ఆ గ్రంథాలయ లైబ్రరీయన్ రాణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం



**బిట్రగుంట, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలు రాజావీధి లోని అమర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం ను మందిరం సాయి సేవకులు డాక్టర్ ఆనందసాగర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఊపిరితిత్తులు, శ్వాసకోస వ్యాధి నిపుణులు డాక్టర్ కళ్యాణి, చిన్న పిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ చిరంజీవి పాల్గొని వైద్య పరిక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరం నిర్వహకులు పసుపులేటి వెంకట శేషయ్య కు సాయి సేవకులు సహాకారాన్ని అందజేశారు.

## స్మశాన వాటికకు స్థలం హద్దులు చూపండి



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రం పరిధిలో స్మశాన వాటికకు చాలీచాలని స్థలం, ఆ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలి ఎన్నో ఏళ్ల నుండి పడుతున్న ఇబ్బందులను గుర్తించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక ప్రజలు గోడు మొరపెట్టుకున్నారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే స్థానిక తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డికి ఈ సమస్య పైన పూర్తి సమాచారం తెలుసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా స్మశాన వాటికకు స్థలం కూడా గుర్తించాలని తెలిపారు.

## కిటకిటలాడిన తుమ్మగుంట అయ్యప్ప సన్నిధి



**విడవలూరు, నవంబర్ 3, ప్రభాతవార్త :** మండలం చౌకచర్ల పంచాయితీ తుమ్మగుంట గ్రామంలో వెలసియున్న శ్రీ గురునాథ్ అయ్యప్ప స్వామి సన్నిధిలో అయ్యప్ప మాలధారణం ధరించే భక్తులు జిల్లా పరిసర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో పాల్గొని అయ్యప్ప మాలాదరణం ధరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు ఆపద్బాంధ చైర్మన్ ఎర్రం రెడ్డి సూధాకర్ రెడ్డి పర్యవేక్షించారు. అదే విధంగా ఆలయంలో భజన కార్యక్రమం, అన్నదానం చేశారు. ఉదయం ఐదు గంటల నుండి ఆలయంలో అయ్యప్ప భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపాలెం, అమ్మపాలెం కోరలు చాచిన విషజ్వరాలు
### అల్లాడుతున్న జనం-అదుపులో పెట్టడంలో విఫలమైన వైద్యాధికారులు



**వలేటివారిపాలెం నవంబరు 3, ప్రభాతవార్త :** మండలంలోని అమ్మ పాలెం, కాకర్లపాలెం గ్రామాల్లో విషజ్వ రాలు కోరలు చాచాయి. అదుపులో పెట్టడంలో వైద్యాధికారులు విఫలం అవుతున్నారు. దీంతో జనం అల్లాడు తున్నారు. గత నెలరోజులుగా జనం జ్వరాలు, వల్లు నొప్పులుతో అల్లాడుతు న్నారు. వైద్యాధికారులు ఒకటిరెండు సార్లు క్యాంపులు పెట్టి చేతులు దులుపుకున్నారు. పంచాయతీ సిబ్బంది ఒకసారి పాగింగ్‌చేసి సరిపెట్టుకున్నారు. అయినా జ్వరాలు అదుపులోకి రాలేదు. దీంతో స్దానిక వైద్యాదికారులు విఫలమయ్యారు. కొత్తకేసులు వస్తూనే ఉన్నాయి. ప్రతి ఇంటిలో ప్రతి వ్యక్తికి వల్లునొప్పులు జ్వరాలే. వలేటివారిపాలెం, కందుకూరు తదితర ప్రాంతాలలోని ప్రైవేటు వైద్యశాలల కెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. పేదసాద జనం వేలరూపాయలు తృణప్రాయంగా వెచ్చిస్తున్నారు. ఒక్కొక్క కుటంబం సుమారు రూ.10నుంచి రూ.70,80వేలు దాకా ఖర్చు పెట్టారు. దాదాపుగా జనం అంతా కూలీనాలీ చేసుకునే జీవనం సాగించేవారు. అయినా వైద్యఖర్చులుకు డబ్బులు లేక అల్లాడుతున్నారు. జ్వరాల విషయం గమనించిన వైద్యాధికారులు ఒకటిరెండు సార్లు గ్రామంలో పర్యటించారు. నామమాత్రంగా వైద్యసేవలు అందించారు. జ్వరాలను అదుపులో పెట్టడంలో వైద్య అధికారులు విఫలం అయ్యారు. పారిశధ్యచర్యల లోపం వలనే సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వైద్యాధికారులు చెప్తున్నారు. జ్వరాలు తగ్గిసు_న్నామని, శానిటేషన్ వలన మరలా రిపీట్ అవుతున్నాయని సీహెచ్‌వో శివరామయ్య చెపు_న్నారు. అదుపులోకి తగిన చర్యలు – డీఎంహెచ్‌వోపారిశుధ్యచర్యలు లోపం వలన సమస్య ఉత్పన్నం అవుతుందని డీప్యూటీ డీఎంహెచ్‌వో ప్రియం వద అన్నారు. విషజ్వరాలు కాదన్నారు. కొత్త కేసులు వస్తుండడాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానన్నారు. పరిస్దితి ఇలా కొనసాగితే మరలా ఉచిత క్యాంపులు పెట్టిస్తానన్నారు. తగ్గడానికి కొంత టైం పడుతుందన్నారు. ఇపుడేమి చేయాలంటే...వైద్యసిబ్బందితోపాటు పంచాయతీ సిబ్బంది అప్రమత్తం కావాలి. వ్యక్తిగతపారిశుధ్యంతోపాటు పరిసరాలు శుభ్రం చేయించాలి. మురుగునీరు తొలగించాలి. రాకుండా చూడాలి. బ్లీచింగు చల్లాలి. పాగింగు చేయాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్తపడాలి. మురుగుకాలువల ప్రవాహానికి అడ్డుతొలగించాలి. పరిసరాల్లో నీరు నిలవలేకుండా చూడాలి.

## ఈ నెల 8న జనరల్‌బాడీ సమావేశం

**వలేటివారిపాలెం నవంబరు 3, ప్రభాతవార్త :** ఈ నెల 8న మండల పరిషత్ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరే ంద్రదేవ్ తెలిపారు. ఎంపీపీ పి.మౌనిక అధ్యక్షతన మధ్యాహ్నం 3గం॥లకు నిర్వహించే ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన సూచించారు.

## వికలాంగుల పట్ల తన పెద్ద మనసును చాటుకున్న విపిఆర్



**ఉదయగిరి, నవంబర్ 03, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గంగుల వారి చెరువుపల్లి పంచాయతీకి చెందిన సంజీవరాజు పల్లి గ్రామంలో నివాసముంటున్న బడబాగ్ని కేశవరాజు తన రెండు కాళ్ల అచేతనంగా మారడంతో ప్రతి పనికి వేరొకరి మీద ఆధారపడుతూ ఒకచోట నుండి మరొక చోటుకి వెళ్లాలంటే ఎవరినో ఒకరిని సహాయం తీసుకోకుండా వెళ్ళాలేని పరిస్థితి. ఉదయగిరి నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యను ఫ్లోరైడ్ మహమ్మారిని పోగొట్టే విధంగా తన సొంత నిధులతో ఎన్నో గ్రామాలలో వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా మంచినీటి ప్లాంట్లను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన త్రాగునీరును ప్రజలకు ఉచితంగా అందిస్తున్న పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. తన సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటూ విద్యార్థుల చదువుల విషయాలలో ఆర్థికంగా వెనుకబడిన ఆడపడుచుల పరిస్థితులలో తాను అండగా ఉంటూ ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ తన సేవా సంస్థ ద్వారా ఎందరో అభాగ్యులను ఆదుకొని మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గ ప్రజల గుండెల్లో పూజలు అందుకుంటున్న పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరొక సేవా దృక్పధ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉదయగిరి నియోజకవర్గంలో వికలాంగులు ఎంతమంది ఉన్నారు అని తన సేవా సంస్థ సభ్యుల ద్వారా వివరాలను సేకరించి వారికి అవసరమైన రీతిలో పరికరాలను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి మండలానికి చెందిన బడబాగ్ని కేశవరాజు కు ఎలక్ట్రికల్ మూడు చక్రాల సైకిల్ను స్వయంగా తన చేతుల మీదుగా పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన వరికుంటపాడు మండలం జడ్పిటిసి సభ్యులురావెళ్ల నాగేంద్ర పారల్మెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంట ఉండి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ పారల్మఎంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లాంటి వ్యక్తి మన జిల్లాకు ఎంపీగా ఉండడం మనం చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం పట్ల ఎంతో సేవా దృక్పథంతో ఉండి ఇక్కడి ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించడంతో పాటు తన సేవా సంస్థ ద్వారా ఎంతో మంది విద్యార్థుల చదువులకు ఇప్పుడు వికలాంగులకు తన చేయూతనందించడం సంతోషంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకులు ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సేరుష్ ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజల అభ్యున్నతి కొరకు నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ ఉండడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. నియోజకవర్గంలో దాదాపుగా వందల సంఖ్యలో వికలాంగులను గుర్తించి వారందరికీ వారి అవసరాలకు తగ్గటుగా పరికరాలు అందజేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు ముందు ముందు రోజులలో మరింతగా ముందుకు తీసుకెళ్లే విధంగా కృషి చేసేందుకు విన్నవిస్తున్నట్లు తెలిపారు.

## కార్తీక మాసంలో సరికొత్త బస్సు సౌకర్యం



**ఉదయగిరి, నవంబర్ 03, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి బస్సు డిపో నుండి అరుణాచలం దేవస్థానానికి నేరుగా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఉదయగిరి డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఉదయగిరి డిపో నుండి నేరుగా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు ప్రతిరోజు ఉదయం ఉదయగిరి నుండి బస్సు బయలుదేరుతుందని అరుణాచలం దేవస్థానానికి వెళ్లాలనుకున్న భక్తులు ముందుగా రిజర్వేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఎండిపోతున్న పంటను కాపాడమని కన్నీరు పెట్టుకున్న రైతు





**ఉదయగిరి, నవంబర్ 03, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో గల 10 ఎకరాల లో వరి పంట నీరు లేక భూమి బీటలు వారి ఎండిపోతున్నది కన్న బిడ్డను చూసుకున్నట్లు పంటను చూసుకునే రైతు తన కళ్ళెదుటే పంట ఎండిపోతూ ఉండడం చూడలేక గట్టును నిలబడి కన్నీరు పెట్టుకుంటున్నాడు. వివరాల్లోనికి వెళితే ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో ప్రాజెక్టుకు దిగువ దాదాపుగా 10 ఎకరాలలో వరి భూమి సాగునీరు లేక ఎండిపోతున్నది పంట పొలాలకు పక్కనున్న వాగు నుండి నీటిని మెటార్ల ద్వారా పంపుచేసి రైతులు పొలాలలో వరి పంటను పండిస్తూ ఉంటారు. కానీ ఈ మధ్యకాలంలో కురిసిన భారీ వర్షాలతో పాటు పిడుగులు పడి పంపుసెట్లకు ఏర్పాటు చేసుకున్న కరెంటు ట్రాన్స్‌ఫర్మర్ కాలిపోయింది. ఈ విషయమై రైతు లు చెన్న కేశవులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు పరిస్థితిని వివరించి చెప్పడం జరిగిందని కానీ ప్రత్యామ్నాయంగా తమకు ఎలాంటి సహాయం చేయలేదని అన్నారు. ఈ రోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పంటకు 12 రోజుల నుండి నీరు లేక చేతికొచ్చిన పంట కళ్ళ ఎదుట ఎండిపోతుంటే చూడకలేకపోతున్నామని అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో మా ఇబ్బందులను గుర్తించి వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని వాఇ ఈ సందర్బంగా అధికారులను కోరుకుంటున్నారు.

## లస్కర్ల గురించి ప్రశ్నించిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందనం అభినందనీయం



**బుచ్చి నవంబర్ 3 ప్రభాతవార్త :** డెల్టాకు నీరు విడుదల చేసేందుకు వచ్చిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వద్ద లస్కర్లు జీతాలు రావడం లేదమ్మ అంటు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక నెలలుగా జీతాలు రాక చిరుద్యోగులైమన మేము ఇబ్బంది పడుతున్నామం అంటు వారు వాపోయారు. వెంటనే స్పందించిన ఆమె మీకు తప్పక కుండా న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. హామి ఇచ్చిందే తడువుగా డిఆర్‌సి మీటింగ్‌లో లస్కర్ల విషయం ప్రస్తావించారు. లస్కర్లకు ఉద్యోగభద్రత కరువైందని అన్నారు. వెంటనే లస్కర్లకు జీతాలు ఇవ్వాలని ఆమె మంత్రులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. మాట ఇచ్చేందే తడువుగా ఆమె స్పందనకు పలువురు అభినందనలు చెబుతున్నారు.

## మంత్రి నారాయణను కలిసిన తోట వెంకటేశ్వర్లు



**కావలి రూరల్, నవంబర్3 ప్రభాతవార్త** నెల్లూరుజిల్లాలోని కాపు,బలిజ,నాయుడు సంఘీయుల విద్యార్థులకు ఆదివారం నెల్లూరుపట్టణంలోని కాపు,బలిజ భవనంలో మంత్రి పొంగూరు నారాయణను మరియు విక్రమసింహపురి యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ యస్.విజయభాస్కర్‌లను కావలి పట్టణ జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలవడంజరిగింది.ఈ సందర్భంగా పలువిషయాలను చర్చించుకోవడం జరిగింది.

**నెల్లూరుకు బయలుదేరిన కాపు,బలిజ,నాయుడు సంఘీయులు...**

నెల్లూరు జిల్లాలోని కాపు,బలిజ భవనంలో జరుగుతున్న కాపు,బలిజ,నాయుడు సంఘీయుల విద్యార్థులకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధిశాఖామాత్యులు పొంగూరు నారాయణ చేతులమీదుగా ఆదివారం ప్రతిభాపురస్కారాలను అందచేస్తున్న సందర్భంగా కావలి డివిజన్‌లోని బలిజ,కాపు,నాయుడు సంఘీయులు బయలుదేరి వెళ్లడం జరిగింది.

## నెల్లూరు పార్లమెంటరీ సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కందుకూరు, నవంబర్ 3, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటరీ సమన్వయ కమిటీ సమావేశంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి, నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా శాసనసభ్యులు, ముఖ్య నేతలతో కలిసి సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి పాల్గొన్నారు.

## విద్యకు ప్రాధాన్యతమిస్తున్న టీడీపీ



**నెల్లూరు, నవంబర్ 3, ప్రభాతవార్త–వైద్యం** పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు టీడీపీ ప్రభుత్వం తగు ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహిస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు నగరంలోని బలిజ(కాపు) భవన్‌లో డాక్టర్ పోకల రవి సహకారంతో బలిజ మెరిట్ విద్యార్థులకు పురస్కారాలు అందజేసే కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సభను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి నారాయణను బలిజ సంఘం నేతలు గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం 104 మంది బలిజ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ డాక్టర్ పోకల రవి సహకారంతో 104 మంది బలిజ మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రూ.4.80 లక్షల నిధులు అందజేయడం అభినందనీయమని కొనియాడారు. టీడీపీ హయాంలో కాపు భవనానికి అన్ని హంగులు తెచ్చామన్నారు. అయితే ఈ భవనాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా ఈ రోజు కాపు బలిజ భవనంలోకి అడుగుపెట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ భవనంలో తొలిసారిగా పేద విద్యార్థులకు పురస్కారాలు అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ పోకల రవి, వారి మిత్రబృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో కాపు బలిజ భవన్‌లో మిగిలిన పనులన్నీ పూర్తి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ మాటిచ్చారు.

## ఫరూక్‌ని సన్మానించిన మాతంగి



**నెల్లూరు, నవంబర్ 3, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు జిల్లాకు విచ్చేసిన ఇన్‌ఛార్జీ మంత్రి వర్యులు మైనార్టీ, న్యాయశాఖ మంత్రి నాశ్యం మొహమ్మద్ ఫరూక్‌ని ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఇంటూరి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫరూక్‌ని సత్కరించిన భూలక్ష్మీ



**నెల్లూరు, నవంబర్ 3, ప్రభాతవార్త–వైద్యం** కూటమి పార్టీల సమన్వయ సమావేశానికి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే జిల్లా సమీక్ష మండలి సమావేశానికి ఇన్‌ఛార్జ్ మంత్రి మహమ్మద్ ఫరూక్ హాజరైన విషయం విధితమే. నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మీ ఆయనకి శాలువా కప్పి మర్యాదపూర్వకంగా ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు లీగల్ సెల్ న్యాయవాది పనబాక గంగరాజు, టీడీపీ నాయకులు పనబాక దయాకర్ తదితరులు కలవడం జరిగింది.

## గ్రామీణ రహదారులకు మహర్దశ - ఎమ్మెల్యే



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 3, ప్రభాతవార్త** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రజలకు అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. గత వైఎస్ఆర్ పాలనలో గ్రామీణ రోడ్ల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేసారని కూటమి ప్రభుత్వం కోటి ఐదు లక్షల రూపాయలు నిధులు తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొడవలూరు రైల్వే గేట్ సమీపంలో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను ప్రారంభించిమన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రోడ్లకు మళ్లీ మంచి రోజులు వచ్చాయి. అధ్వాన పరిస్థితిలో ఉన్న రోడ్ల కారణంగా నిత్యం ప్రమాదాలతో ప్రజలు అవస్థలు పడుతున్న కారణంగా కొత్త రోడ్లు వేసే వరకు గుంతలు పడ్డ రోడ్లకు తాత్కాలిక మరమత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు. గుంతలు పడ్డ రోడ్లను బాగు చేసే కార్యక్రమం తలపెట్టిన ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో బుచ్చి, కోవూరు, విడవలూరు, కొడవలూరు మండలాలలో దాదాపు 62 కిలో మీటర్ల మేర గుంతల రోడ్లు ఉన్నాయని ఆర్‌అండ్‌బి ఇంజనర్లు గుర్తించారు. ఆ పనులు సంక్రాంతి లోపు పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా గుంతల పూడికే పనులలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని కాంట్రాక్టర్లు గుర్తించుకోవాలని ఏదైనా అవకతవకలు జరిగితే దానికి బాధ్యత అధికారులదే అవతారాన్ని గట్టిగా మందలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి అధికారులతో పాటు కొడవలూరు తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి, ఎంపిడిఓ వెంకటసుబ్బయ్య, రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ సెక్రటరీ జీవితం శేఖర్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, పలు శాఖ అధికారులు, తెలుగుదేశం నాయకులు మండపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, తువ్వర ప్రవీణ్ కుమార్, నాప వెంకటేశ్వర్లు నాయుడు, పాటు రమేష్ బాబు, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జీలాని బాషా, పంది శ్రీనివాసులు, పుట్ట శ్రీనివాసులు, తువ్వార ప్రవీణ్ కుమార్, కరకట మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు - తువ్వర



**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 3, ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా ఎన్నికైన కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మండల ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు తువ్వర ప్రవీణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాశనం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాడి తప్పిన పాలన ...

### కన్నెత్తి చూడని జిల్లా అధికారులు ...! విధులకు దుమ్మా కొడుతున్న సిబ్బంది...





**వరికుంటపాడు,నవంబర్ 3,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం హయంలో ప్రజల వద్దకే పాలన అందించాలనే ధ్యేయంతో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ నేడు అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభాసు పాలైవుతుంది.వరికుంటపాడు మండలంలో 12 గ్రామ సచివాలయాలు ఉండగా వాటిపై మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ కరువు కావడం తో సచివాలయ ఉద్యోగులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతూ వారి ఇష్టానుసారంగా విధులు హాజరైవుతున్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి .నెలలో ఒకటో తారీఖీను మాత్రమే పెన్షన్లు అందించేందుకు మాత్రమే పూర్తి స్థాయిలో సిబ్బంది హాజరవుతుండడం మిగిలిన రోజుల్లో వచ్చామా బయోమెట్రిక్ వేసామా,జారుకున్నామా అనే రతీలో సిబ్బంది వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వచ్చేదే 11 గంటలు దాటిన తరువాత ,వచ్చిన వెంటనే ఫీల్డ్ వర్కు పేరుతో జంప్ అవుతూ ,విధులకు దుమ్మా కొడుతున్నారు.

**ముఖం చాటేస్తున్న పంచాయతీ కార్యదర్శులు :** సచివాలయ వ్యవస్థను నడిపించాల్సిన పంచాయతీ కార్యదర్శులు అస్సలు తమకు సచివాలయాలల్లో విధులకు ఎలాంటి సంబంధం లేనట్లు వ్యవహరిస్తు ,ఎంపిడిఒ కార్యాలయం వద్దే మకాం వేస్తున్నారు .సచివాలయాల్లో ఏ సేవలు అందుతున్నాయో పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శులు ఆ సేవలను గాలికి వదిలేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరిస్తున్నారు. కొన్ని సచివాలయాల్లో అయితే సేవలందించేందుకు అవసరమైన ప్రింటర్ లు కూడా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం ప్రజలు ప్రవేటుకేంద్రాలను ఆశ్రయించాల్సి నపరిస్థితి నెలకొంది.

**రెవిన్యూ కార్యదర్శులు జాడ ఎక్కడ :** మండలంలో రెవిన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయి.వాటి సమస్యలు పరిష్కారం కోసం రైతన్నలు ప్రతి రోజు రెవి న్యూ కార్యదర్శులు(వీఆర్ఓ) ల కోసం సచివాలయాలకు పోవడం వారు అక్కడ అందుబాటులో లేరని తెలియడంతో తహశీల్దార్ కార్యాలయానికి పరుగులు తీయాల్సిన పరిస్థితి అని రైతులు వాపోతున్నారు.కనీసం ఓ గంట సమయమైనా సచివాలయాల్లో ఉండాల్సిన అధికారులు అక్కడ పట్టుమని పది నిమిషాలు కూడా ఉండడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.ఇలా సచివాలయాల్లో పని చేసే అన్ని శాఖలకు సంబంధించి అధికారుల తీరు అలానే ఉందని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.



**పాలన మారినా .....రాత మారదా :** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడింది మండలంలో పాలన సక్కబడుద్దిలే ఇప్పుడైన తమరాత మారదా అని ఎదురు చూస్తు,తమ సమస్యలను ఇప్పుడైనా పరిష్కరించుకోవచ్చని ప్రజలు ఆశా పడితే ఆ ఆశాలు కాస్తా అత్యాశగానే మా రాయి.సచివాలయాలే కాదు మండల స్థాయి అధికారుల కార్యాలయాలు కూడా సమయ పాలన పాటించడం లేదని,మరి కొంత మంది అధికారులైయితే పగలు అంతా పనులు చేసిన పనులు కానట్లు అర్ధరాత్రి వరకు పనులు చేస్తున్నారనే అందులో పని చేసే సిబ్బందే అధికారి తీరు పట్ల చావలేక,మింగలేక అనేచందంగా కొట్టిమిట్టాడు తున్నారు.ఆ శాఖలో పనిచేసే కింది స్థాయి సిబ్బంది ని సైతం ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆ కార్యాలయం వద్ద గుసగుసలు వినిపిస్తున్నాయి.మరో కార్యాలయంలో అయితే రెగ్యూలర్ ఉద్యోగులు లేరని సాకు తో ముగ్గురు వ్యక్తులను ఆపరేటర్‌లుగా నియమించుకొన్నారనీ,అందులో ఓ వ్యక్తికైతే పని ఒక్కటి వేతనంరెండు రకాల వేతనాలను అందించడం వెనుక దాగి ఉన్న మర్మమే మిటో,ఆ మండల స్థాయి అది. కారికి ఆ వ్యక్తి పై ఎందుకంత ప్రేమా తెలియటం లేదు.ఇలా ప్రతి శాఖ పని తీరు విమర్శల పర్వమే తప్ప ఎక్కడా కూడా ప్రజలకు ఉపయోగకరంగా కనపడడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు

**జిల్లా అధికారులు కన్నెత్తి చూడరా !** నెల్లూరు జిల్లా కేంద్రానికి వరికుంటపాడు మండలం అత్యంత సుదూరం కావడంతో జిల్లా స్థాయిలో ఏ శాఖకు చెందిన అధికారి కూడా ఈ మండలం వైపు కన్నేత్తి చూడకపోవడంతో మండలంలో అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని,అందువలనే ఇక్కడ పాలన ఇలా నడుస్తుందనే ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.మండల సర్వసభ్యసమావేశానికి గాని,ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి కాని మండల స్థాయి అధికారులు హాజరు కావడం లేదంటే ఇక్కడ విధులు నిర్వహించే అధికారుల పని తీరును ఎండగట్టవచ్చని విమర్శలు వినిపిస్తున్నాయి.కాబట్టి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల పాలనను గాడిన పెట్టాలని ,సచివాలయాల వ్యవస్థపై దృష్టి సారించాలనీ,ప్రజలకు మెరుగైన సేవలందేలా చూడాలని మండల ప్రజానీకం వేడుకుంటున్నారు.

## గొలగమూడిలో కాకాణి పర్యటన



**వెంకటాచలం, నవంబర్ 3, ప్రభాతవార్త** వెంకటాచలంపల్లి మండలం గొలగమూడి గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి. శ్రీభగవాన్ వెంకయ్యస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి కాకాణికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్ధ ప్రసాదాలు అందజేసిన కార్యనిర్వాహణాధికారి, అర్చకులు.

## ఇన్‌చార్జ్ మంత్రిని సన్మానించిన అంకినపల్లి




**వింజమూరు,నవంబర్3ప్రభాతవార్త:** నెల్లూరుకు వచ్చిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఎం.ఎం.డి.ఫరూక్‌ను ఆదివారం ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి , దుత్తులూరు మాజీ ఎంపిపి శ్రీకుర్తి రవీంద్రబాబులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మైనర్ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు



**కావలి, నవంబర్ 3 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ పరిధిలో అనేక కాలువలు పూడిపోయి ఉన్నాయని, మైనర్ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనులు చేయడంలో అత్యంత జాప్యం చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం జిల్లా రివ్యూకమిటి సమావేశంలో ఎమ్మెల్యే దగుమాటి తనదైన శైలిలో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో చెరువులకు సంబంధించి కలుజులు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. చెరువులు, కాలువలమీద ప్రతిఏడాది ఆరునెలలపాటు లస్కర్లు పనిచేస్తుంటారన్నారు. వారికి వోయంఅండ్ఆర్ ఫండ్స్ ద్వారా జీతాలు చెల్లించే ఆనవాయితి ఉందన్నారు. వెంటనేవారికి జీతాలు చెల్లించకపోతే పంటలకు నీరందించే పరిస్థితి ఉండదన్నారు. కావలి నియోజకవర్గంలో 73 మైనర్, పంచాయితీరాజ్ చెరువులు ఉన్నాయన్నారు. ఇటీవల కురిసిన భరీవర్షాలవల్ల చాలా చెరువులకు గండ్లుపడే పరిస్థితి ఉందన్నారు. వాటిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మేజర్ ఇరిగేషన్ విభాగం పనిచేసినంతగా మీడియం, మైనర్ ఇరిగేషన్ విభాగాలు పనిచేయడం లేదని ఎమ్మెల్యే దగుమాటి విమర్శించారు. రైతులకు నీళ్లందించేందుకు చెరువుల కలుజులు సక్రమంగా లేవన్నారు. ఇంజన్‌లతో తోడాల్సిన పరిస్థితి ఉందన్నారు. యఫ్‌డిఆర్, యన్ఆర్‌జియస్, ఓయంఅండ్ఆర్ నిధులను విడుదల చేయాలన్నారు. కావలి చెరువుకింద 25వేల ఎకరాల్లో వరి సాగుచేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అందుచేత కావలి నియోజకవర్గ రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. దేశానికి వెన్నుముక అయిన రైతన్నలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## జిల్లా ఇన్‌చార్జిమంత్రి యన్‌యండి ఫరూఖ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, నవంబర్3 ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా ఇన్‌చార్జిమంత్రి యన్‌యండి ఫరూఖ్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. ఆదివారం నెల్లూరులో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జిమంత్రిని సత్కరించి ఆయనతో కొంతసేపు ముచ్చటించారు.

## సర్పంచ్ నాదెండ్ల రంగయ్య మృతి పార్టీకి తీవ్ర నష్టం



**వరికుంటపాడు,నవంబర్ 3,ప్రభాతవార్త :** వరికుంటపాడు మండలంలో వైసీపీ కి పెద్ద దిక్కుగా ఉన్న యర్రంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాదెండ్ల పెద్ద రంగయ్య మృతి చెందడం పార్టీకి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందని వైసీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని యర్రంరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సర్పంచ్ నాదెండ్ల పెద్ద రంగయ్య కుటుంబాన్ని మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరామర్శించి,కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చి,ధైర్యం నింపారు.మంచి మనిషి గా,అందరివాడిగా,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తి నాదెండ్ల పెద్ద రంగయ్య అని ,ఆయన అకాలమరణం మేకపాటి కుటుంబానికి తీరనది అని అన్నారు.తన అన్న మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి కి అత్యంత ఆప్తుడని వారి కుటుంబానికి మేకపాటి కుటుంబం అండగా ఉంటుందని భరోషానిచ్చారు.ఈ కార్యక్రమములో మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు,మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్,మాజీ ఎఎంసి డైరెక్టర్ దాసరి ఎర్రా ఓబయ్య,పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు,జి.కొండారెడ్డిపల్లి సర్పంచ్ కుమ్మిత ప్రతాప్ రెడ్డి,తోటలచెరువు పల్లి సర్పంచ్ పేర్ణంపాటి పెద్ద మౌలాలి,నాయకులు మాగంటి తిరుపతయ్య,కొమ్మలపాటి మాలకొండరావు,ముడియాల మురళికృష్ణారెడ్డి, వెంకటరత్నం,వెంకటేశ్వర్లు,గుర్రం వెంకటేశ్వర్లు,చెనికల ఆవులయ్య,రేగలగడ్డ బంగారుబాబు పాల్గొన్నారు

## ముగిసిన రాష్ట్రస్థాయి యోగా చాంఫియన్ షిప్‌పోటీలు



**నెల్లూరు,నవంబరు 3 ప్రభాతవార్త–విద్య** నెల్లూరుజిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 68వ రాష్ట్రస్థాయి అండర్–14,17 బాలబాలికల యోగా చాంఫియన్ షిప్‌పోటీలు రెండవ రోజు ఆదివారం ముగిసాయి. అండర్–14 బాలుర విభాగంలో ఆర్టిస్టిక్‌లో ప్రధమస్థానాన్ని నగరానికి చెందిన శోధన్ సొంతం చేసుకోగా రిధమిక్‌లో సంతోష్ కైవశం చేసుకున్నారు. ట్రెడిషనల్ విభాగంలో సోధన్,సంపత్,సంజయ్‌కుమార్, చరణ్,వెంకట్‌లు గెలుపొందారు. బాలిక విభాగంలో ట్రెడిషనల్‌లో అప్సానా,హర్షిత, కౌషిక,దివ్యాంజలి, జాన్సీలక్ష్మీలు గెలుపొందారు. అండర్–17 బాలుర ట్రెడిషనల్ విభాగంలో కార్తీక్‌రామ చంద్ర, అశోక్,మనోహర్, అజీజ్, జ్యోతి మహేంద్రలు విజయం సొంతం చేసుకోగా రిధమిక్‌లో ధృవబరణి, ఆర్టిస్టిక్‌లో రామచంద్రారెడ్డిలు విజయం సాధించారు. అలాగే బాలికల విభాగంలో రిధమిక్‌లో వైష్ణవి, ఆరిస్టిక్‌లో ఎంజి.పావనిలు విజయం సాధించారు. ట్రెడిషనల్ విభాగంలో అర్మిత, భార్గవి, తస్లీమా, శ్రీముఖి,హేమధనుశ్రీలు విజయం సాధించారు.ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విజయం సాధించిన వారిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరిగిందని స్కూల్‌గేమ్స్ కార్యదర్శి విజయ, టోర్నమెంట్ నిర్వాహకులు పి.థామస్ పీటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి గురుప్రసాద్, పరిశీలకులు పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమంతి నాదెండ్లను సత్కరించిన సుజయ్‌బాబు



**నెల్లూరు,నవంబరు3 ప్రభాతవార్త–విద్య** రాష్ట్ర పౌర సరఫరాలశాల మాత్యులు నాదెండ్ల మనోహర్‌ను ఆదివారం జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెటి సుజయ్‌బాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రేటిగుంట విమానాశ్రయంలో ఆయనకు పుష్పగుచ్చాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇటీవల తిరుపతిలో దీపం పధకంనిమిత్తం విచ్చేసి తిరుగుపప్రయాణంలో ఉన్న మంత్రిని ఆయన కలిసి విడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నాకా బంద్ ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టిన పోలీసులు



**నెల్లూరు క్రైం, నవంబర్ 3, ప్రభాతవార్త** జిల్లాలో జరిగే అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్ట వేసేందుకు నాకా బంద్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆయా స్టేషన్ అధికారులు సిబ్బంది విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు. అన్ని కూడళ్ళు, హైవే, ప్రకాశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. క్షుణ్ణంగా వాహనాలు చేసి తనిఖీ నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా అక్రమ రవాణా అడ్డు కట్టకు ముమ్మరంగా చర్యలు తీసుకున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలని హెల్మెట్ ధరించాలని సూచించారు. లైసెన్స్ లేని, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటివి నిర్మూలించాలనే ఎస్పి ఆదేశాల మేరకు తగు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అతివేగం ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైనింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఎస్పి ఆదేశించారు. జాతీయ రహదారులపై రాంగ్ రూట్‌లలో వెళ్ళవద్దని, గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, తమకు ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలని పోలీస్ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు



**సైదాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త** మండల పరిధిలోని ఊటుకూరు, లింగ సముద్రం గ్రామాల సమీపంలో పేకాట నిర్వహిస్తున్న స్థావరాలపై సైదాపురం ఎస్సై కాంతికుమార్ తన సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఊటుకూరు గ్రామంలోని చెత్తసంపద కేంద్రం, లింగసముద్రం గ్రామ పరిధిలో పేకాట నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో ఊటుకూరు గ్రామంలో ఆరు మంది పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.5920లు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అలాగే లింగసముద్రం గ్రామంలో ఆరు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.26710లు నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలియజేశారు.